


# పేదల దరికి పథకాలు

**ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం**

**ప్రజల భాగస్వామ్యం అవసరం : నిర్మల జయప్రకాశ్ రెడ్డి**

**అర్హులందరికి సంక్షేమ పథకాల చేరికపై దృష్టి : కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డి, అక్షిత బ్యూరో:
ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కంది మండలంలోని రైతు వేదికలో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతం ఆలపించి, ముఖ్యమంత్రి మిగతా.. 2లో




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శుక్రవారం 17, ఏప్రిల్ 2026

**ఏడాదిగా ఆర్‌డీఓ కోర్టులో కదలని ఎల్టీఆర్ ఫైళ్లు!**

**అగ్రవర్ణాల కబ్జాలో వందల ఎకరాల ఆదివాసీ భూములు**

# కలెక్టర్ సాబ్ .. కొత్తగూడెం ఏజెన్సీలో 1/70 చట్టం బ్రతికే ఉందా?

కొత్తగూడెం /అక్షిత బ్యూరో:
భారత రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన రక్షణ కవచం ఐదవ షెడ్యూల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అపహాస్యమవుతోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో




గిరిజనేతరులకు భూమి బదిలీని నిరోధించే 1/70 (ఎల్టీఆర్) చట్టం కేవలం కాగితాలకే పరిమితమైందా అన్న అనుమానం కలుగుతోంది. టేకులపల్లి మండలంలోని పలు రెవెన్యూ గ్రామాల్లో జరుగుతున్న పరిణామాలు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలోని రెవెన్యూ యంత్రాంగం చిత్తశుద్ధిని నిలదీస్తున్నాయి.

**ఏడాది గడిచినా వీడని నోటీసుల పర్వం!**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని కొప్పురాయి రెవెన్యూ గ్రామ పరిధిలో సుమారు 90 ఎకరాల గిరిజన భూమిని ఆంధ్ర ప్రాంతం నుండి వలస వచ్చిన రెండు అగ్రవర్ణ కుటుంబాలకు చెందిన 10 మంది వ్యక్తులు గిరిజన చట్టాలను ఉల్లంఘించి పట్టాలు చేసుకున్నారు. దీనిపై నిరుపేద గిరిజనులు గతేడాది కొత్తగూడెం ఆర్‌డీఓకు ఎల్టీఆర్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. చట్ట ప్రకారం తక్షణమే విచారణ జరిపి భూములను గిరిజనులకు అప్పగించాల్సి ఉండగా, ఏడాది కాలంగా అధికారులు కేవలం నోటీసుల పేరుతో కాలయాపన చేస్తూ గిరిజన చట్టాలను అపహాస్యం చేస్తున్నారు. అధికారులు నోటీసులతో కాలయాపన చేస్తుంటే అక్రమార్కుల ఆగడాలు మరింత ఊపందుకుంటున్నాయి. ఎల్టీఆర్ నమోదైన 90 ఎకరాలే కాకుండా, అదనంగా మరో వంద ఎకరాల భూమిని ఆక్రమించి ఫెన్సింగ్ వేస్తున్నారు. చివరకు గిరిజనులు అడవికి వెళ్లే దారిని సైతం మూసివేసి, ఆర్టికల్ 21 ప్రసాదించిన జీవన మిగతా.. 2లో

## సాగర్ జర్నలిస్టులకు త్వరలో అక్రిడిటేషన్ కార్డులు

- మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి హామీ
- హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి
- దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక విలేకరులు

నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి:
అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ జర్నలిస్టులకు రాష్ట్ర




మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి తీపి కబురు అందించారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన టియుడబ్ల్యూజే ఐజేయు ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి మిగతా.. 2లో



## పేమెంట్ కోటా సీఎం రేవంత్ రెడ్డి

- ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా అభివృద్ధి శూన్యం
- పేదల ఇల్లు కూలగొట్టడమే కాంగ్రెస్ పతనానికి నాంది
- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం అక్షిత బ్యూరో:
పేమెంట్ కోటాలో సీఎం అయిన రేవంత్ రెడ్డి నేను అందరినీ తొక్కుకుంటూ వచ్చానని ప్రగల్భాలు పలుకుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో వచ్చిన తరువాత చేసిన అభివృద్ధి పనులను చూపెట్టాలని తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అప్పు కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరంలో చేసిందని విమర్శించారు. బుధవారం వైరాలోని స్థానిక కట్టా నరసింహారావు స్వగృహంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ధి శూన్యమని పేదలు కట్టుకున్న ఇళ్లను కూల్చి దోచుకోవడమే వారి పరమ విధిగా మారిందని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి గురించి ప్రజలే మాట్లాడుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రానికి చేసిన ప్రాజెక్టులు అభివృద్ధి పనులు వివరాలు తెలియజేయాలని అన్నారు. ఖమ్మంలో వెలుగుమటలో భూదాన్ భూముల్లో ఇల్లు నిర్మించుకున్న 820 మందికి కేవలం 310 ఇల్లు మాత్రమే కేటాయించారని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అందరికీ ఇల్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. 33% మహిళా బిల్లు ప్రవేశపెడితే జిల్లాలో 15 నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని టిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తామని అన్నారు. దేశంలో రాష్ట్రంలో త్వరలో పెను మార్పులు చోటుచేసుకుంటాయని పార్లమెంటు స్థానాలు అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయి వాటి కనుగుణంగా టిఆర్ఎస్ పార్టీ పటిష్టంగా అడుగులు వేస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు స్వలాభం కోసం ధనార్జననే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడే ధోరణి పూర్తిగా వ్యతిరేకంగా ఉందని కోటి రూపాయలు ఖర్చుపెట్టి వేలకోట్ల రూపాయలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో నువ్వు తీసుకున్న మాట వాస్తవమా కాదా అని సూటిగా మిగతా.. 2లో

## కలెక్టర్ సాబ్ .. కొత్తగూడెం ఏజెన్సీలో
# 1/70 చట్టం బ్రతికే ఉందా?

మొదటి పేజీ తరువాయి..

హక్కును కాలరాస్తున్నారు. దీనిపై స్థానిక తహసీల్దార్‌కు మొరపెట్టుకున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అగ్రవర్ణాల ఒత్తిళ్లకు తలొగ్గడమేనని స్పష్టమవుతోంది. ఇదే మండలంలోని గంగారం రెవెన్యూ పరిధిలో మరో గిరిజనేతరుడు చట్ట విరుద్ధంగా సంపాదించిన 80 ఎకరాలపై దాఖలైన ఎల్టీఆర్ ఫిర్యాదు కూడా కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయంలో దుమ్ము పట్టి పోతుంది. బోడు రెవెన్యూ గ్రామానికి చెందిన మరో కేసులో అగ్రవర్ణ గిరిజనేతరులు నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలపై కూడా ఎల్టీఆర్ కేసు నమోదు చేసి ఏడాది గడిచినా ఇంకా పరిష్కరించలేదు. ఇదే అదనుగా అగ్రవర్ణ గిరిజనేతరులు ఎల్టీఆర్ ఫిర్యాదు చేసిన ఆదివాసీ నాయకురాలిని బెదిరింపులకు గురి చేసారని, దీనిపై ఆర్డీఓకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకూ ఎలాంటి చర్యలూ తీసుకోలేదని సమాచారం. జిల్లా కలెక్టర్ గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తున్నా, క్షేత్రస్థాయిలో ఇలాంటి భూదందాలు వెలుగు చూడకపోవడం గమనార్హం.

### ఎల్టీఆర్ చట్టం ఏం చెప్తోంది?

1/70 చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుడి నుండి గిరిజనేతరుడికి భూమి బదిలీ కావడం పూర్తిగా చట్టవిరుద్ధం. చట్టంలోని సెక్షన్ 3(1)(ఏ) (బి) ల ప్రకారం గిరిజనేతరులకు భూమి బదిలీ నిషేధించబడుతుంది. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరుడి ఆధీనంలో భూమి ఉంటే, అది అక్రమంగా బదిలీ అయినట్లుగానే చట్టం ప్రాథమికంగా భావిస్తుంది. దానిని సక్రమమని నిరూపించుకోవాల్సిన బాధ్యత సదరు గిరిజనేతరుడిదే. ఏజెన్సీ ప్రాంతంలోని భూమిని గిరిజనేతరులకు బదిలీ చేసే అధికారం ప్రభుత్వానికి కూడా లేదని 1997 లోనే సమత వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఒక చారిత్రాత్మక తీర్పుతో స్పష్టం చేసింది. వి.సోములమ్మ వర్సెస్ డిప్యూటీ కలెక్టర్ (1993) కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఫుల్ బెంచ్ కూడా గిరిజన భూముల రక్షణే ప్రభుత్వానికి పరమావధి కావాలని నొక్కి చెప్పింది. ఇన్ని చట్టాలు, తీర్పులు ఉన్నా కొత్తగూడెం ఆర్డీఓ కోర్టులో ఎల్టీఆర్ ఫైళ్లు ఎందుకు ముందుకు సాగడం లేదని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

### కలెక్టర్ సాబ్ ... మీరైనా జర స్పందించండి!

తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఉత్తర్వు జి.ఓ.ఎంఎస్.నెం.4 తేదీ 12.01.2021, చీఫ్ కమిషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్ (సిసిఎల్ఏ) సర్క్యులర్ 1/2021 ప్రకారం, రెవెన్యూ కోర్టులు , స్పెషల్ ట్రిబ్యునళ్లు ఎల్టీఆర్ కేసులను 30 నుండి 120 రోజుల వ్యవధిలోపల కచ్చితంగా పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. ఈ ఆదేశాలు గిరిజనుల చట్టబద్ధమైన హక్కుల రక్షణ కోసం జారీ చేయబడ్డాయి. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కులను కాపాడాల్సిన బాధ్యత జిల్లా రెవెన్యూ యంత్రాంగం బాస్ అయిన జిల్లా కలెక్టర్ పైనే ఉంది. కాబట్టి ఇప్పటికైనా అక్రమార్కులకు సహకరిస్తున్న అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని, టేకులపల్లి మండలంలోని పెండింగ్ ఎల్టీఆర్ కేసులను యుద్ధప్రతిపాదికన పరిష్కరించి ఆదివాసీలకు న్యాయం చేయాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.ం

## సాగర్ జర్నలిస్టులకు త్వరలో
# అక్రిడిటేషన్ కార్డులు

మొదటి పేజీ తరువాయి..

ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా యూనియన్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి నల్గొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, కార్యదర్శి కలిమెల నాగయ్య చైర్మన్‌ను కలిసి నాగార్జున సాగర్ విలేకరుల సమస్యలను వివరించారు. సాగర్ కేంద్రంగా పనిచేస్తున్న వివిధ పత్రికల విలేకరులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. వినతిపై సానుకూలంగా స్పందించిన శ్రీనివాసరెడ్డి నాగార్జునసాగర్ విలేకరులకు అక్రిడిటేషన్ సదుపాయం కల్పించే విషయంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉంది.

రాబోయే ఎగ్జిక్యూటివ్ సమావేశాల నాటికి నూటికి నూరు శాతం అర్హులైన విలేకరులందరికి కార్డులు అందేలా కృషి చేస్తామని హామీ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.అంతర్జాతీయ గుర్తింపు ఉన్న నాగార్జున సాగర్ వంటి ప్రాంతంలో మీడియాకు అక్రిడిటేషన్ లభించడం వల్ల స్థానిక జర్నలిస్టులకు వృత్తిపరమైన గుర్తింపు లభిస్తుంది పర్యాటక అభివృద్ధి వార్తలకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం మరియు మీడియా అకాడమీ తీసుకుంటున్న ఈ నిర్ణయం పట్ల నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక విలేకరులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పేమెంట్ కోటా సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి..

ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్టు అంచనా పెంచి 19 వేల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దోచుకోవడానికి సిద్ధమైంది కాంగ్రెస్ ప్రభుత్వం అని దీనిని అడ్డుకునేందుకు దశలవారీగా ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈనెల 19న ఖమ్మంలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి కార్యకర్త హాజరుకావాలని ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరవుతున్నారని సకాలంలో బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ఖమ్మం బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు నాయకులు కట్టా కృష్ణార్జునరావ్ వనమా విశ్వేశ్వరరావు బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరావు అప్పం సురేష్ కొణిజర్ల మండలం అధ్యక్షులు పోట్ల శ్రీనివాసరావు

వార్డు కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి మాదినేని సునీత దుర్గాప్రసాద్ దొంతబోయిన వెంకటేశ్వరావు కామినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల దరికి పథకాలు

మొదటి పేజీ తరువాయి..

సందేశాన్ని ప్రసారం చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్‌బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను ప్రజలకు తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ వంటి నూతన పథకాలపై అవగాహన కల్పించారు. కొందరు లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలను వెల్లడిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజాపాలన––ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ ఫలాలు చివరి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రైతులకు రైతు భరోసాతో పాటు వ్యవసాయ యంత్రాలు అందజేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం సమగ్ర పాఠశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు పోషకాహారం అందిస్తున్నామని వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మార్చి 6 నుంచి ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్ కింద ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే శానిటేషన్, ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టామని, ఏప్రిల్ 2న గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ప్రస్తుత వారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి గ్రామంలో పోలీసు శాఖతో కలిసి కార్యక్రమాలు చేపట్టాలని సర్పంచులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చూడటం సర్పంచుల బాధ్యత అని పేర్కొన్నారు.

జిల్లాలో సివిల్ సప్లైస్ ద్వారా మూడు నెలల రేషన్ పంపిణీ జరుగుతోందని, అందులో ఇప్పటికే 80 శాతం పంపిణీ పూర్తయిందని తెలిపారు. రాబోయే రబీ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలను పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, ఇందుకు సర్పంచులు, స్వయం సహాయక సంఘాల మహిళలు సహకరించాలని కోరారు. ఈజీఎస్ కింద పాఠశాలల్లో మరుగుదొడ్లు, కాంపౌండ్ గోడలు, గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేసేలా చొరవ చూపాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఆర్ఓ జీఎం తుల్జా నాయక్, ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ రవికుమార్, ఎంపీఓ మహేందర్ రెడ్డి, సర్పంచులు, ఉపసర్పంచులు, మండల సమాఖ్య ప్రతినిధులు, మహిళలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలకు ఉపాధి కాంతులు

**గ్రామాల ఆభివృద్ధిలో సర్పంచులు కీలకం కావాలి..**

**పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ దివ్య దేవరాజ్**

**ప్రతి లబ్ధిదారుడికి ఫలితాలు అందిస్తాం**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..**

**హాజరైన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** మహిళా మణులకు ఉపాధికాంతులు అందించి వారు జీవితంలో నిలదొక్కుకునేలా చేయడమే లక్ష్యంగా ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు నిర్వహిస్తున్నామని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ దివ్య దేవరాజ్ అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఇందులో భాగంగా మహిళలను బస్సులకు యజమానులను చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికే తెలంగాణలోని 558 మండలాలలో మహిళలను బస్సులకు యజమానులను చేసినట్లు వెల్లడించారు. కొత్త బస్సులను కొనుగోలు చేయాలన్న, కాంట్రాక్టు పద్ధతిలో బస్సులు తీసుకోవాలన్న ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బాధ్యతలను మహిళలకు అప్పగించి ఉపాధి దిశగా వారిని ముందడుగు వేయించడమే కాకుండా, బస్సుల కొరత కూడా తీర్చే ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు. కేవలం బస్సులు



మాత్రమే కాకుండా సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులను కూడా మహిళలకు అందిస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాల భవనాలను కూడా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్మాణం తలపెట్టిందని. ఇందులో భాగంగా మూడు నెలల్లో 8000 భవనాలను నిర్మించేందుకు శ్రీకారం జరిగిందని అన్నారు. పలు గ్రామాలలో గ్రామపంచాయతీ ద్వారా మహిళా సంఘానికి స్థలాన్ని మహిళలు తమ హక్కుగా తీసుకున్నారని, తమకు స్థలం కేటాయిస్తేనే ఓటు వేస్తామని చెప్పి మరి సాధించుకోవడం మహిళా చైతన్యానికి నిదర్శనమని అన్నారు. మహిళలలో అక్షరాస్యతను పెంచే కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల ప్రగతిలో సర్పంచ్ ల పాత్ర చాలా కీలకమని, 15వ ఆర్థిక సంఘం నిధులను ఉపయోగించుకొని సర్పంచులు గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఉపాధి కూలీలకు సహకారం అందించే సర్పంచులకు మాత్రమే సిసి రోడ్లు ఇవ్వాలని అధికారులకు సూచించారు.

### గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

మహిళల సాధికారికత, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో ఉందని, ప్రభుత్వం అందించిన సహకారాలను ఉపయోగించుకొని గ్రామీణ ప్రాంతాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతారని ఆయన వెల్లడించారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు చాలావరకు ఇప్పటికే పూర్తి కాగా, మిగతావి చివరి దశలో ఉన్నాయని తెలిపారు. అతి త్వరలో మిగతా వాటిని కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి ఎలాంటి సమస్యలు సర్పంచ్లు తన దృష్టికి తెచ్చిన వెంటనే స్పందిస్తున్నానని ఆయన వెల్లడించారు. అదేవిధంగా ప్రజా పాలనలో భాగంగా 99 రోజుల కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు.

పురపాలికలో ప్రతివార్డు, నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఆర్డీవో సరిత, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, కమిషనర్ సునీత రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
శుక్రవారం 17, ఏప్రిల్ 2026



## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై సమీక్ష

**వలిగొండ /అక్షిత న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు"ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" పై వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి జగన్నాధ రావు హాజరయ్యారు. మార్చి 6వ తేదీ నుండి 99 రోజులపాటు గ్రామ స్థాయి నుండి మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో, అర్హులైన లబ్ధిదారులకు అందరికీ ప్రభుత్వం అందించే పథకాలు అందినాయని ఒకవేళ ఎవరైనా పొందనియెడల వారికి కూడా తప్పకుండా అమలు చేయాలని నిర్ణయించబడింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ఏర్పాటైన నాటి నుండి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పురోగతిపై ప్రతి శాఖాధికారులు తమ నివేదికలను సమర్పించారు. గ్రామ సర్పంచులు లేవనెత్తిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలందర్ రెడ్డి, మండల రెవెన్యూ అధికారి దశరథ్ నాయక్, మండల విద్యా అధికారి భాస్కర్, మండల పంచాయతీ అధికారి శ్రీమతి వై. ప్రేమలత, వ్యవసాయ అధికారి అంజని దేవి, వైద్య శాఖకు చెందిన డా. వేణు మాధవి, డా. జ్యోతి, డా. ఖాజా, విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ నర్సింహ, పంచాయతీ రాజ్ శాఖ సహాయ ఇంజనీర్ సందీప్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీమతి రమ్య, ఐకేపీ అసోసియేట్ ప్రాజెక్ట్ మేనేజర్ అంజయ్య, హౌసింగ్ శాఖ ఏఈ కిరణ్, అశోక్, గ్రామ పంచాయతీ సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జననేత మహమ్మద్ జావీద్ మృతిపై డా. పీటర్ నాయక్ లకావత్ ప్రగాఢ సానుభూతి

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ జావీద్ మృతి పట్ల తీవ్ర విషాదం వ్యక్తమవుతోంది. ఆయన మృతి ప్రజా జీవనానికి రాజకీయ రంగానికి ఒక అపూర్వ లోటుగా భావించబడుతోంది.



ఈ నేపథ్యంలో ఇంటర్నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ డా. పీటర్ నాయక్ లకావత్ స్పందిస్తూ జావీద్ మరణంపై ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. సమాజానికి సేవ చేయ డంలో ఆయన చూపిన అంకితభావం ప్రజలతో కలిసిపోయే స్వభావం రాజకీయ రంగంలో ఆయన చేసిన సేవలు ఎప్పటికీ స్మరణీయమని పేర్కొన్నారు. జావీద్ వంటి నిస్వార్థ నాయకుడిని కోల్పోవడం సమాజానికి తీరని లోటని అభివర్ణించారు. ఈ దుర్ఘటనలో ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ క్లిష్ట సమయంలో వారికి ధైర్యం ఆత్మస్థైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం

**వనపర్తి అక్షిత ప్రతినిధి:** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం రామనంత పురం గ్రామంలో భారత రాజ్యాంగం నిర్మాణ కర్త, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలకు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు గ్రామ యువ నాయకులు శివుడు తన స్వంత ఖర్చులతో మాథమెటిక్స్ పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ప్రథమ బహుమతి కీర్తి , ద్వితీయ బహుమతి దీప్తి , తృతీయ బహుమతి వినయ్ లకు హెడ్ మాస్టర్ శేఖర్ గౌడ్ తో కలిసి విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా శివుడు మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులు చదువుకొని గ్రామానికి పేరు తీసుకు రావాలని కోరారు. గ్రామానికి, పాఠశాలకు ఏ అవసరం ఉన్న నా వంతు సహకారం ఎల్లపుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థులు తిరుపతి, కృష్ణయ్య, రామస్వామి, ఆంజనేయులు, మంజునాథ్, పరమేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**

రోడ్డు ప్రమాదాల నివారణకు అందరం కృషిచేద్దామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సును రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రత నిబంధనలు






పాటించకపోవడం ప్రమాదాలకు ముఖ్య కారణమని పేర్కొన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా కంటి పరీక్షలు, శారీరక పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గడువు దాటిన వాహనాలను రోడ్లపైకి రాకుండా చూడాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ మద్యం తాగి వాహనాలు నడపకుండా చూడాలని పోలీస్ అధికారులు సూచించారు. వాహనదారులు బాధ్యతగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలన్నారు.

రోడ్డు ప్రమాదం జరిగిన గోల్డెన్ అవర్ ఆస్పత్రికి తీసుకెళ్లే లోపు చేయాల్సిన ప్రాథమిక చికిత్స పై ప్రజలకు అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. మన పరిధిలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఆర్టీసీ ఆర్ఎం రాజు మాట్లాడుతూ మనదేశంలో ఏటా రెండు లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు. సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సుల్లో వెళ్లాలని వివరించారు. రవాణా శాఖ ఉప కమిషనర్పెద్దింటి పురుషోత్తం మాట్లాడుతూ అతివేగం, అజాగ్రత్త, నిద్రలేమి, మైనర్లు వాహనాలు నడపడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. ఎదిగిన పిల్లలు కళ్ళముందే చనిపోతే తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదరహిత తెలంగాణకు కృషి చేయాలన్నారు. డిఎంహెచ్ఓ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీపీఆర్, ప్రథమ చికిత్స పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రహవీర్ పథకానికి శ్రీకారం చుట్టాయన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించే అన్ని ఆసుపత్రుల్లో రహవీర్ కింద రూ. లక్షన్నర వరకు వైద్య సహాయం అందిస్తారని వివరించారు. క్షతగాత్రులను ఆస్పత్రుల్లో చేర్చిన వారికి రహవీర్ కింద 25 వేల బహుమతి అందిస్తారని తెలిపారు. తల్లిదండ్రులకు రోడ్డు భద్రతా నిబంధనలను విద్యార్థులు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నాటిక ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు, శాఖల అధికారులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్యులు సిపిఆర్ చేసే విధానం చేసి చూపించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడిపిన జిల్లాలోని ఆర్టీసీ, లారీడ్రైవర్లతో పాటు ప్రైవేటు విద్యాసంస్థల డ్రైవర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్డీవో మహేశ్వర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ గంద్ర శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ వినోద్, స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేతా రెడ్డి, రోడ్డు రవాణా శాఖ, వైద్య , ఆర్ అండ్ బి అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ ప్రక్రియలో

# వేసవి దృష్ట్యా రక్షణ చర్యలు

### జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్ర వడగాలులు, ఉష్ణోగ్రతల దృష్ట్యా వరి ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు, సేకరణ పనులను నిర్వహించే సిబ్బంది రక్షించడానికి నిర్దిష్ట చర్యలను తప్పక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం, మంచిర్యాల, గద్వాల్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్ వంటి జిల్లాలలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం అత్యవసర హెచ్చరికను జారీ చేసిందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు నీడ కల్పించేందుకు



తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులు, హమాలీలకు వడదెబ్బ తగలకుండా నివారించడానికి చల్లటి తాగునీరు, మజ్జిగ, ఓ.ఆర్.ఎస్. అందించే "చలివేంద్రాలను" ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎండ తీవ్రతతో వడదెబ్బకు గురి కాకుండా రైతులు తమ ధాన్యాన్ని ఉదయం 11 గంటల లోపు / సాయంత్రం 4 గంటల తర్వాత తీసుకువచ్చేలా ప్రోత్సహించాలని, మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల మధ్య కాలంలో ధాన్యం దించడం, తూకం వేయడం వంటి శారీరక శ్రమతో కూడిన బహిరంగ పనులను పరిమితం చేయాలని, రైతులు ఎండలో వేచి ఉండే సమయాన్ని తగ్గించడానికి, ఖచ్చితమైన టోకెన్ / అపాయింట్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ఐస్ ప్యాక్‌లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ప్రాథమిక థర్మామీటర్లు కలిగిన ప్రథమ చికిత్స కిట్లు తప్పక అందుబాటులో ఉండాలని తెలిపారు. సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం / 108 అంబులెన్స్ సేవకు సంబంధించిన సంప్రదింపు వివరాలను అందరికీ స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలను గుర్తించేలా అధికారులు, పర్యవేక్షకులకు తగిన శిక్షణ ఇవ్వాలని, కళ్ళు తిరగడం / వికారం కలగడం, గుండె వేగంగా కొట్టుకోవడం, గందరగోళం / తీవ్రమైన అలసట లక్షణాల ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. వడదెబ్బకు గురైన వారిని ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు దాహం వేయకపోయినా తరచుగా నీరు త్రాగాలని, టీ / కాఫీకి దూరంగా ఉండాలని, తలను కప్పుకోవడానికి గొడుగులు, టోపీలు / దూది తువ్వాళ్లను వినియోగించాలని, లేత రంగు, వదులుగా ఉండే దుస్తులను ధరించాలని తెలిపారు. ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవడానికి మజ్జిగ, నిమ్మరసం వంటి వాటిని వెంట తీసుకువెళ్లాలని తెలిపారు. రైతులు ఎద్దుల బండ్లపై వస్తుంటారని ఈ క్రమంలో జంతువుల కోసం ప్రత్యేక నీడ ఉన్న ప్రదేశాలు ఉండేలా ఏర్పాట్లు చేయాలని, పశువులలో వేడి ఒత్తిడిని నివారించడానికి, వాటి తొట్టెలలో తాజా, చల్లని నీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొన్ని ప్రదేశాలలో తీవ్రమైన వేడి కారణంగా, అకస్మాత్తుగా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని, ఈ సందర్భంలో వరి తడవకుండా నివారించడానికి టార్పాలిన్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన మరి దాన్యం కొనుగోలు ప్రక్రియను ఇలాంటి అవాంతరాలు, అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.





# రహదారి భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

**అడిషనల్ డీజీపీ సీఐడీ, ఏసీబీ, చారు సిన్హా.**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** ప్రస్తుత సమాజంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతో మంది యువత ప్రాణాలు కోల్పోవడం అత్యంత ఆందోళనకరమని, రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని రాష్ట్ర అడిషనల్ డీజీపీ సీఐడీ మరియు ఏసీబీ చారు సిన్హా పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్త రోడ్డు భద్రతా వారోత్సవాలు ఏప్రిల్ 13 నుండి 18 వరకు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పర్యవేక్షణలో స్థానిక అస్త్ర కన్వెన్షన్ హాలు నందు గురువారం 'అరైవ్ అలైవ్' అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చారు సిన్హా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు 'డిఫెన్సివ్ డ్రైవింగ్' అత్యంత కీలకమని చెప్పారు. ఒకరి నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు పాటించాల్సిన ప్రధాన అంశాలను ఆమె వివరించారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించడం విస్మరించకూడదు.ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రాణాపాయానికి సంకేతాలు.మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడటం నేరమని హెచ్చరించారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం విద్యార్థులకు అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడే సీపీఆర్ విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. అలాగే మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి సహకారంతో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరితో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు విద్యార్థులకు అడిషనల్ డీజీపీ చేతుల మీదుగా ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, వేణుగోపాల్, శ్రీనివాస్ జి, మెడికవర్ ఆసుపత్రి వైద్యులు, పలువురు ఇన్స్పెక్టర్లు మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని టవర్ పనులు నిలిపివేయాలి

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో నిర్మిస్తున్న ఎయిర్‌టెల్ టవర్ పనులను నిలుపుదల చేయాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం సంఘటన స్థలంలో నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టవర్ నుంచి వచ్చే రేడియేషన్ కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గత సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అయినప్పటికీ యథావిధిగా ఎయిర్‌టెల్ టవర్ నిర్మాణ పనులు కొనసాగుతుండటంతో గురువారం సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.



ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మందమర్రి సింగరేణి కాలరీస్ కంపెనీ జీఎం రాధాకృష్ణ తక్షణమే స్పందించి, టవర్ నిర్మాణ పనులను పాఠశాల మైదానం నుంచి మరో అనుకూల స్థలానికి తరలించేలా చర్యలు చేపట్టాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన అల్ఫోర్స్ సీబీఎస్ఈ విద్యార్థులు

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** విద్యార్థులకు పటిష్టమైన ప్రణాళికలతో బోధించినట్లయితే సంచలనాత్మక ఫలితాలను సాధించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో సీబీఎస్ఇ ఫలితాల్లో సంచలనాత్మక ఫలితాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి పాత్రికేయుల సమావేశానికి, విద్యార్థుల సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు చాలా చక్కటి ప్రణాళికలతో మరియు అత్యుత్తమ బోధన సిబ్బందితో బోధన అందిస్తూ జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మక పరీక్షల్లో ప్రశంసనీయమైన మార్కులను సాధింపచేస్తున్నామని హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ప్రకటించినటువంటి సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ హై స్కూల్‌కి చెందినటువంటి విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించడం పట్ల హర్ష వ్యక్తం చేశారు

103 మంది విద్యార్థులు 500 మార్కులకు గాను 450 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో నూతన చరిత్రను సృష్టించారని హర్షం వ్యక్తం చేశారు. సానీక 494, ఆదిత్య492, ఎం.శ్రీహిత, ఏ.హర్ష ఏ.శ్రీనిత 490మార్కులు, కే.ఓం కార్తికేయ, కె.అస్మిత కే.అభిజ్ఞ 488 మార్కులు, ఏ.స్వరవిస్తృతి 487 మార్కులు, ఎం.శ్రీగౌరి 486 మార్కులు, కె.వర్ధిని 485 మార్కులు, ఉదయశ్రీ వి. అభిరామ్ 484, కే.మోక్స్, జి. సాయి సుశేన్ , ఈ ప్రమేష్ రెడ్డి -483 మార్కులు సాధించారని మరియు విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో నూరు శాతం మార్కులు సాధించారని సంతోషం వ్యక్తం చేశారు. .

ప్రారంభించిన నాటి నుండి అల్ఫోర్స్ సీబీఎస్ఇపై చేయి సాధిస్తుంని ఘనవిజయాలను సాధించుటకై తోడ్పాటు అందిస్తున్న తల్లిదండ్రులకు మరియు అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి సిబ్బందికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు జాతీయ స్థాయిలో మెరిసినటువంటి విద్యార్థులందరికీ అభినందనలు తెలిపి పుష్పగుచ్ఛాలను అందజేసి రానున్న రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేసి జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు.ద

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# కూతురుపై తండ్రి ఫిర్యాదు

**జగిత్యాల, అక్షితబ్యూరో:**

కోట్ల విలువైన ఆస్తిని గిఫ్ట్ డీడ్ చేయించుకొని పోషించడం లేదంటూ అట్టి రిజిస్ట్రేషన్ రద్దు చేసి తన పేరిట మార్పించాలని రాయికల్ మండలం మూటపల్లి గ్రామానికి చెందిన ఏనుగు లింగారావు( 80) అనే వృద్ధుడు సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్‌ను ఆశ్రయించి జగిత్యాల ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్



అధికారి కోట వసంత కు ఫిర్యాదు చేశారు.

సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో ఆయన విలేకరులకు తన గోడు వినిపించారు...తనకు సంబందించిన ఆస్తి గిఫ్ట్ డీడ్ చేయించుకొని ప్రతి నెల పోషణ, వైద్య ఖర్చులు ఇవ్వకపోవడంతో వృద్ధులమైన తల్లిదండ్రులము పలు ఆర్థిక, శారీరక ఇబ్బందులు పడుతున్నామని అట్టి గిఫ్ట్ డీడ్ రద్దు చేసి తిరిగి నా పేరిట మార్పించి తగు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో కలెక్టర్, ఎస్పీ లకు ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్, వృద్ధుల చట్టం కాన్సిలియేషన్ అధికారి పి. సి. హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు ఎం. డి. యాకూబ్, ప్రకాష్, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# చదువుకుంటేనే మంచి భవిష్యత్తు

**మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:**

శ్రీమతి సరోజిని రాములమ్మ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో నిర్వహించిన 28వ ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ సరోజిని రాములమ్మ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ వంటి విద్యాసంస్థలు విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. 1998లో స్థాపించబడిన ఈ కళాశాల ఫార్మసీ విద్యలో మంచి గుర్తింపు పొందిందని పేర్కొన్నారు.

విద్యార్థులు కేవలం చదువుతో పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా జ్ఞానం సంపాదించాలి అని సూచించారు. ఫార్మసీ రంగంలో ఉన్న అవకాశాలను వినియోగించుకుని దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఫ్రెషర్స్ కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచడమే కాకుండా, కొత్త స్నేహాలను ఏర్పరచే వేదికగా నిలుస్తాయని తెలిపారు.




కాలేజ్ నిర్వహణ మరియు అధ్యాపకులు విద్యార్థుల అభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందించారు. భవిష్యత్తులో ఈ కాలేజ్ నుండి మంచి ఫార్మసిస్టులు, పరిశోధకులు తయారవ్వాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గౌరవ మున్సిపల్ కమిషనర్ పెద్దబల్లి రామాంజుల, చైర్మన్ డా.పి.బాలరాజ్, డైరెక్టర్ డా. పి. శిరీష, ప్రిన్సిపాల్ డా. టి. మంజుల, కాంగ్రెస్ నాయకులు బి. చందు యాదవ్ .వినయ్ కుమార్ పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలో విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

**విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసిన**

**అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్**

**గద్వాల, అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్, గద్వాల్ నియోజకవర్గాల పరిధిలోని అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గద్వాల్ జిల్లా యంత్రాంగం గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అలంపూర్, గద్వాల నియోజకవర్గాల పరిధిలోని వివిధ మండలాలకు చెందిన టాపర్లకు ప్రశంసా పత్రాలను అందజేసిన

అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు , గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి , మరియు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గార్ల చేతుల మీదుగా విద్యార్థులు ఈ గౌరవాన్ని అందుకున్నారు.

తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఎమ్మెల్యే విజయుడు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ విద్యార్థులు

ఉన్నత శిఖరాలకు చేరాలని, విద్యార్థులు కేవలం ఇంటర్మీడియట్ తోనే ఆగకుండా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలకు ఎదగాలని, మన గ్రామానికి, జిల్లాకు పేరు తీసుకురావాలని,

తల్లిదండ్రుల శ్రమను, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి, రూపాయి రూపాయి కూడబెట్టి పిల్లలను చదివిస్తున్నారని, వారి కష్టానికి ప్రతిఫలంగా గొప్ప లక్ష్యాలను చేరుకుని వారి ముఖంలో చిరునవ్వు చూడాలని హితవు పలికారు,విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తమ ఆశయాలను నెరవేర్చుకోవాలని, జిల్లా గౌరవాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను చూసి జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

**రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేత విష్ణు వర్ధన్ రెడ్డి**

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేదప్రకాష్ హిమబిందు కుటుంబాన్ని రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి పరామర్శించారు.



బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హన్మకొండ ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబంలోని ముగ్గురు కటంగూరి వేదప్రకాష్, హిమబిందు తమ కుమారుడు అర్జున్ రెడ్డిలు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పశ్చిమ నియోజకవర్గం రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కటంగురి వేద ప్రకాష్ హిమబిందు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అ భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. అనంతరం విష్ణువర్ధన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ఏకాగ్రత పాటించాలని చిన్న తప్పులు పెద్ద నష్టాన్ని కలిగిస్తాయని వాహనాలు నడిపేటపుడు తగు జాగ్రత్తలు పాటించాలని యువతకు పిలుపునిచ్చారు.







# బాధితులకు భరోసా కేంద్రాలు కొండంత అండ


**కరీంనగర్ భరోసా కేంద్రం తనిఖీ చేసిన అడిషనల్ డీజీపీ చారు సిన్హా**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** లైంగిక వేధింపులకు గురైన మహిళలు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణంలో చేయూతను అందించి, వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు 'భరోసా' కేంద్రాలు కొండంత అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర అడిషనల్ డీజీపీ సీఐడీ, ఏసీబీ చారు సిన్హా పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా కొత్తపల్లిలో ఉన్న 'భరోసా' కేంద్రాన్ని ఆమె సందర్శించి, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలను తనిఖీ చేశారు. కేంద్రంలోని ప్రతి విభాగాన్ని సందర్శించిన అడిషనల్ డీజీపీ, సిబ్బందితో మాట్లాడి పనితీరును సమీక్షించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు తక్షణ న్యాయ సహాయం, కౌన్సిలింగ్ అందించడంలో ఏమాత్రం జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు మంచి సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా పక్కాగా ఆధారాలను సేకరిం చాలని, బాధితులకు ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. 2024 డిసెంబర్లో ప్రారంభమైన ఈ కేంద్రం, బాధితులకు పోలీస్ స్టేషన్లు మరియు ఆసుపత్రులకు తిరిగే ఇబ్బంది లేకుండా ఒకే చోట అన్ని సేవలు అందించడం అభినందనీయమన్నారు.తనిఖీ అనంతరం భరోసా కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ వెంకట స్వామి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ పుల్లయ్య, ఎస్సై అనూష, భరోసా కేంద్రం సిబ్బంది మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పిస్తాం

**-గ్రామ సర్పంచ్ ఎం.నార్య నాయక్**

**గద్వాల,అక్షిత న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్దతండ గ్రామంలోని ఉపాధి హామీ పథకంలో భాగంగా- జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒకరికి గ్రామంలో పని కల్పిస్తా మని గ్రామ సర్పంచ్ ఎం.నార్య నాయక్ తెలిపారు.మరియు ఎండాలు ఎక్కువగా ఉండడం వలన తగు జాగ్రత్తలు తీసు కుంటూ పని చేయాలని చెప్పడం జరి గింది.వడదెబ్బ, డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండ టానికి రోజుకు 3-4 లీటర్ల నీరు, మజ్జిగా మరియు నిమ్మ రసం త్రాగాలని చెప్పడం జరిగింది. అలాగే ఉపాధి హామీ పని చేస్తున్నా ప్రతి ఒక్కరికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించడమే లక్ష్యం**

**రక్తదానం చేయాల్సింది హాస్పిటల్‌లో - రోడ్ల మీద కాదు.**

**- దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్**

**పెద్దఅడిశర్ల పల్లి(గుడిపల్లి), అక్షిత ప్రతినిధి:**

దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పెద్దఅడిశర్ల పల్లి మండల పరిధిలోని ఏ.కే.బి.ఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పరిశీలన మరియు ఇందులో భాగంగా గుడిపల్లి మండలంలోని చిలకమర్రి గ్రామంలో నిర్మించునున్న మెయిన్ డెలివరీ సిస్టర్న్ నిర్మాణ పనులను ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎ.కె.బి.ఆర్ లిఫ్ట్ స్కీము ద్వారా దేవరకొండ నియోజకవర్గము లోని గుడిపల్లి మండలం లో గల చిలకమర్రి,సూరేపల్లి, రోళ్ళకల్ గ్రామాల క్రింద ఉన్న 4609 ఎకరాల ఆయకట్టుకు మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గము లోని గుర్రంపోడు మండలం లో గల పాల్వాయి, షాఖాజిపూర్, పార్లపల్లి, కాల్వపల్లి,పాశవారి గూడెం మరియు మక్కపల్లి గ్రామాల క్రింద ఉన్న 2082 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించుటకు రూ.90.96 కోట్ల విలువతో మొత్తం ఆయకట్టు 6691 ఎకరాల ఆయకట్టుకు లిఫ్ట్ పనులు మంజూరు అయింది అన్నారు.ఈ ఎత్తిపోతల పథకం ద్వారా అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి 54మీటర్ల హెడ్ కు 5ఇ355 కిలోవాట్ల సామర్థ్యం గల పంపులతో 80 క్యూసెక్కుల నీరు ఎత్తిపోయబడుతాయి అని అన్నారు.పంపు హౌస్ కాంక్రీట్ పనులు పూర్తి చేయడం జరిగింది అన్నారు.ప్రేజర్ మెయిన్ పైపు లైను మొత్తం కి.మీ 5.100 కు గాను కి.మీ 4.000 కు పైపు లైను పనులు పూర్తి అయినవి.ఎ.కె.బి.ఆర్ లిఫ్ట్ స్కీము పనులు 36%







ఇప్పటికే పూర్తి అయినది.

ప్రాజెక్టు పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అధికారులను, కాంట్రాక్ట్ లను ఆదేశించారు. నిర్ణీత కాలవ్యవధిలోగా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసి ప్రజలకు

# సదాశివపేట తాగునీటి సమస్యలపై జగ్గారెడ్డి, నిర్మల సమీక్ష

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** సదాశివపేట పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యల పరిష్కారంపై కాంగ్రెస్ నాయకులు జగ్గారెడ్డి, నిర్మల సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, మిషన్ భగీరథ, ప్రజారోగ్య శాఖ అధికారులతో కలిసి విస్తృతంగా చర్చించారు. పట్టణంలోని ప్రతి ఇంటికి రోజూ గంటన్నర పాటు శుద్ధమైన తాగునీరు అందించేలా ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. సింగూరు డ్యామ్ నుండి నేరుగా మంజీర నీటిని సరఫరా చేయడానికి ఇంటెక్ వెల్, ఫిల్టర్ బెడ్‌లు, నిల్వ ట్యాంకులు, కొత్త పైపులైన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు



వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.135 కోట్ల వ్యయం అవుతుందని ఇంజినీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం సుమారు 60 వేల జనాభాకు రోజుకు 21 లక్షల గ్యాలన్ల నీరు అవసరమవుతుండగా, ప్రతిపాదిత కొత్త వాటర్ స్కీమ్ ద్వారా 52 లక్షల గ్యాలన్ల నీటిని అందుబాటులోకి తేనున్నట్లు అధికారులు వివరించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కనీసం 50 సంవత్సరాలపాటు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రణాళిక ఉండాలని జగ్గారెడ్డి సూచించారు. ఈనెల 17న మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించి ప్రాజెక్టుపై చర్చించాలని ఆదేశించారు.

రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల కౌన్సిలర్ల అభిప్రాయాలను, వారి వార్డుల్లోని సమస్యలను నమోదు చేయాలని సూచించారు. ఈనెల 18న ఎంపీ, ఎమ్మెల్యేలను వ్యక్తిగతంగా కలిసి వారి అభిప్రాయాలను సేకరించాలని తెలిపారు. అనంతరం ఈనెల 19న పట్టణ ప్రజల అభిప్రాయాలను కూడా తీసుకుని అవసరమైన మార్పులు చేర్పులు చేయాలని పేర్కొన్నారు.

అదే రోజు రాత్రి తుది నివేదికను తమకు అందజేస్తే, మరుసటి రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పిస్తామని జగ్గారెడ్డి తెలిపారు. ప్రాజెక్టు వ్యయం రూ.135 కోట్లుగా అంచనా వేసినప్పటికీ, ప్రజాభిప్రాయం మేరకు వ్యయం పెరిగినా అభ్యంతరం లేదని స్పష్టం చేశారు.

ఎన్నికల హామీల అమలు భాగంగా ముందుగా తాగునీటి సమస్యను పరిష్కరించడంపై దృష్టి సారిస్తామని, అనంతరం పేదలకు ప్లాట్ల పంపిణీ, ప్రతి వార్డుకు రూ.8కోట్ల అభివృద్ధి నిధుల కేటాయింపుపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాటర్ స్కీమ్‌కు ఆమోదం లభించిన వెంటనే టెండర్లు పిలిచి, రెండేళ్లలో పనులను పూర్తి చేస్తామని జగ్గారెడ్డి వెల్లడించారు.






# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం

### -ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం అవసరం : నిర్మల జయప్రకాశ్ రెడ్డి

### అర్హులందరికీ సంక్షేమ పథకాల చేరికపై దృష్టి : కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కంది మండలంలోని రైతు వేదికలో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతం ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రసారం చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్‌బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను ప్రజలకు తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ వంటి నూతన పథకాలపై అవగాహన కల్పించారు. కొందరు లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలను వెల్లడిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ ఫలాలు చివరి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రైతులకు రైతు భరోసాతో పాటు వ్యవసాయ యంత్రాలు అందజేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం సమగ్ర పాఠశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు పోషకాహారం అందిస్తున్నామని వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మార్చి 6 నుంచి ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్ కింద ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే శానిటేషన్, ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టామని, ఏప్రిల్ 2న గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ప్రస్తుత వారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి గ్రామంలో పోలీసు శాఖతో కలిసి కార్యక్రమాలు చేపట్టాలని సర్పంచులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చూడటం సర్పంచుల బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలో సివిల్ సప్లైస్ ద్వారా మూడు నెలల రేషన్ పంపిణీ జరుగుతోందని, అందులో ఇప్పటికే 80 శాతం పంపిణీ పూర్తయిందని తెలిపారు.

రాబోయే రబీ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలను పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, ఇందుకు సర్పంచులు, స్వయం సహాయక సంఘాల మహిళలు సహకరించాలని కోరారు. ఈజీఎస్ కింద పాఠశాలల్లో మరుగుదొడ్లు, కాంపౌండ్ గోడలు, గ్రామపంచాయతీ, అంగన్వాడి భవనాల నిర్మాణ పనులను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేసేలా చొరవ చూపాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఐసీ జీఎం తుల్జా నాయక్, ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ రవికుమార్, ఎంపీఓ మహేందర్ రెడ్డి, సర్పంచులు, ఉపసర్పంచులు, మండల సమాఖ్య ప్రతినిధులు, మహిళలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే అంబేడ్కర్ విగ్రహాలు వెంటనే నిర్మాణం చెయ్యాలి

**త్రిపురారం, అక్షిత న్యూస్:** రోడ్డు విస్తరణలో భాగంగా తీసినటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే అంబేడ్కర్ విగ్రహాల పునప్రతిష్టకు నిర్మాణం చేసినటువంటి పిల్లర్ దిమ్మను భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి అగ్రకుల అహంకారం తో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజునే దిమ్మను కూలత్రోయడంతో దానికి నిరసనగా గురువారం నాడు బాబాసాహెబుపేటా చౌరస్తాలో పలు కుల సంఘాల నాయకులు, ప్రజాస్వామ్యవాదులు, పూలే, అంబేద్కర్ వారసులు బిఎల్ఎఫ్ నాయకులు అందరుకలిసి బారి ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నిడమానూరు మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాలు అంబేద్కర్‌ని కొనియాడుతుంటే మనదేశంలో ఇంకా అంటారని తనం పోలేదన్నారు దానికి ప్రతిరూపమే అంబేద్కర్ జయంతి రోజున అగ్రకుల అహంకారంతో దిమ్మని కూల గొట్టడమే అన్నారు. పూలే అంబేద్కర్ దిమ్మను కూల కొట్టడం అంటే దేశంలో ఉన్నటువంటి 90 శాతం మంది బీసీ ఎస్సీ ఎస్టీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమే అని అన్నారు.. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సిపిఎం జిల్లా నాయకులు మాల మహానాడు జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి సైదులు, బీసీ సంఘాల నాయకులు నగిరి వెంకన్న త్రిపురారం ఒకటో వార్డు సభ్యులు చింతకాయల యాదయ్య, సిపిఎం నాయకులు కాశి, చిత్ర నరేష్, కోరిక నరసయ్య,మాజీ వార్డు సభ్యులు అశోక్, కొల్లి రాము, కోరే కోటేష్, జలంధర్ లక్ష్మణ్, మండల వెంకట్, అంగరాజు గంగాధర్, భూపతి వెంకట చెర్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నేతకు దళితరత్న అవార్డు

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** హైదరాబాద్ రవీంద్రభారతిలో డాక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మరియు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగలకు చేసిన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం దళిత నాయకులకు దళితుల కోసం విశిష్ట సేవలు అందించిన వారికి దళితరత్న అవార్డు ప్రధానం చేశారు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం నల్లవారి పల్లి గ్రామం చెందిన



ఎమ్మార్పీఎస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కలకొండ యాదగిరి మాదిగ కు దళిత రత్న అవార్డును గంటా సుదర్శన్ అన్న చేతుల మీదుగా అవార్డును అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా యాదగిరి మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో ఉద్యమంలో తను చేసిన సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది దళిత రత్న అవార్డు రావడానికి సహకరించిన ఎమ్మార్పీలు రాష్ట్ర అధ్యక్షులు టైగర్ మేడి పాపయ్య ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గంట సుదర్శన్ రాష్ట్ర నాయకులకు మండల నియోజకవర్గ ఇన్చార్జిలకు అధ్యక్షులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

## కొండాపూర్ వాటర్‌వర్క్స్ వర్క్ ఇన్స్పెక్టర్
# గుండ్ల శంకర్‌కు దళితరత్న అవార్డు..

**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:** ఈ నెల 14వ తేదీన రవీంద్ర భారతి లోడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ లు కో చైర్మెన్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి రోజున కొండాపూర్ వాటర్ వర్క్స్‌లో వర్క్ ఇన్స్పెక్టర్‌గా పని చేస్తున్న ఉద్యోగి గుండ్ల శంకర్ కు దళితరత్న అవార్డు పురస్కారంను అందు కున్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ కో చైర్మెన్ లు దొమ్మాటి సుదర్శన్ బాబు, అల్లి బిల్లీ మహేందర్ లు గుండ్ల శంకర్ అందించిన విశిష్ట సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి వారికి మెమెంటోను అందజేశారు.



చేస్తున్న వృత్తిలో లో కూడా సేవాభావం తో పని చేస్తున్న శంకర్ ను పలువురు ప్రముఖులు ప్రశంసలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు జి. చెన్నయ్య పాల్గొని అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుండ్ల శంకర్ మాట్లాడుతూ నేను విధులు నిర్వహిస్తున్న వాటర్ వర్క్స్ లో కూడా ప్రజలకి అతిముఖ్యం అయిన నీటిసరఫరా లో కూడా సేవాభావంతో పనిచేశానని దానికి ఈ దళితరత్న అవార్డు పురస్కారం ను అందించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ పెద్దలకి, నా వృత్తిలో నాకు ఈ అవార్డు పురస్కారం రావడానికి సహకారం అందించిన వాటర్ వర్క్స్ అధికారులకి, సిబ్బంది ఈ సందర్భంగా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలిపారు.

# ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### సమ్మెలో భాగంగా అర్ధ నగ్నంగా నిరసన తెలిపిన ఆర్టిజన్ కార్మికులు

**షాద్‌నగర్, అక్షిత ప్రతినిధి:**
ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరిం చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని షాద్నగర్ డివిజన్ జేఏసీ చైర్మన్ ఆంజనేయులు యాదవ్, కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. షాద్నగర్ డివిజన్ కార్యాలయం ముందు కొనసాగుతున్న సమ్మెలో భాగంగా గురువారం అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యలు



ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తమ సమస్యలను పరిష్కరిం చాలని కార్మికులు చేపట్టిన సమ్మెను ప్రభుత్వం కన్నెత్తి కూడా చూడకపోవడం దారుణం అన్నారు.

ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ ను అమలు చేయాలని, విద్యా అర్హత ఆధారంగా ఆర్టిజన్ ఉద్యోగుల కన్వర్షన్ చేయాలన్నారు. విద్యుత్ సంస్థలో 04-12-2016 కంటే ముందు అన్ని అర్హతలు ఉండి పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులుగా కొనసాగుతున్న వారందరినీ ఆర్టిజన్ గా గుర్తించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించడంతోపాటు 2026 పిఆర్సిని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ కార్మికుల పాల్గొన్నారు.

# పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో మొక్కజొన్న మార్కెట్ ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ దండు నరసింహ

### కార్యక్రమంలో పాల్గొన్న పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలంలో యాసంగి మొక్కజొన్న పంటను మండలం రైతులందరూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత కొనుగోలు కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మొక్కజొన్న మార్కెట్ ప్రారంభించరు. మార్కెట్ చైర్మన్ దండు నరసింహ మాట్లాడుతూ గత ప్రభుత్వం మొక్కజొన్న పంటలు వేయకూడదు అని రైతులను భయభ్రాంతులకు



గురి చేసినటువంటి సందర్భాలు చూశాము. కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు మొక్కజొన్న వేసుకుంటే గరిష్ట ధరతో కొనుగోలు చేయడం జరుగుతుంది. కాబట్టి రైతులందరూ ప్రైవేటు దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ సంస్థలకు అమ్ముకొని లాభాల బాటలో ఉండాలని అలాగే సన్న వడ్ల కూడా 500 రూపాయలు క్వింటాల్కు బోనస్ కింద ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వ సంస్థకి అమ్మి లాభాల బాటలో ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.సత్యం, సర్పంచ్ మొట్టె కురుమయ్య, మాజీ జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య, మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వరరావు, పి.ఎ.సి.ఎస్,సి ఈ ఓ ఎండి సిరాజ్, మాజీ సింగల్ విండో చైర్మన్ లు గోపాలరావు, మాజీ సర్పంచులు రమేష్ రావు, బి శ్రీనివాస్



యాదవ్,పగడాల చిన్నయ్య, అరవింద్ మాజీ ఎంపిటిసిలు డి రవికుమార్,అశోక్ రెడ్డి, వెంకట స్వామి గౌడ్ కాంగ్రెస్ నాయకులు బాలు నాయక్, వెంకట్ స్వామి, శివశంకర్,డాక్టర్ గాదరి చంద్రశేఖర్, ఉప సర్పంచ్లు కొత్త రవీందర్ రెడ్డి బై రాముడు, మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్, యూత్ నాయకులు బెట్టరి నాగరాజ్, వంగూరి స్వామి, ముచ్చపోతు శంకర్, బ్యాగరి మల్లేష్, పి ఎ సి ఎస్ సిబ్బంది, మండల మహిళ సమైక్య సభ్యురాలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో మహిళలకు, పేద కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన

### యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్

**వరంగల్, అక్షిత బ్యూరో:** మహిళలకు స్వయం ఉపాధి రంగంలో శిక్షణ ఇవ్వడం కోసం ఆర్థిక ఎదుగుదలకు సహాయకారిగా నిలిచేం దుకుగాను ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఇస్తున్న శిక్షణలు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు క్షేత్ర సందర్శన ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు నైపుణ్య శిక్షణ ప్రాముఖ్యతను తెలుసుకోవచ్చని ఏహెచ్టియు ఇన్స్పెక్టర్ .శ్యాంసుందర్ అన్నారు.

గురువారం క్షేత్ర సందర్శనను హనుమకొండ లోని ఆసుంట భవన్ నుండి ఇన్స్పెక్టర్ జండా ఊపి ప్రారంభించినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా బాల్యవివాహాలు, బాలల పైన లైంగిక వేధింపుల నిర్మూలన పైన అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ముఖ్యంగా మహిళా సాధికారత కొరకు వివిధ నైపుణ్య శిక్షణ పొందిన మహిళలకు ఇండస్ట్రీస్ క్షేత్ర ప్రదర్శన ద్వారా అనేక అవకాశాలు లభిస్తాయని వారికి ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి పొందుటకు ఇటువంటి సందర్శన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.




కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులోని టాప్ టెక్స్టైల్ ఇండస్ట్రీ హెచ్,ఆర్ మేనేజర్ పి సురేష్ మాట్లాడుతూ ఇండస్ట్రీలో మహిళలకు గల ఉద్యోగ అవకాశాలు ఇండస్ట్రీ ఇటువంటి దుస్తుల తయారు,ఇతర దేశాలకు ఏ విధంగా ఎగుమతి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్ ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్ అండ్ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఎస్సై సుధాకర్ పోలీస్ సిబ్బంది రామారావు, తదితరులతో పాటు వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

# మన భాష సంస్కృతులను రక్షించుకోవాలి

### ఇతర దేశాల్లో మన సంస్కృతి విస్తరిస్తుంటే మనం మర్చిపోవడం బాధాకరం

### హిందూ ధర్మ సమ్మేళన సమితి గౌరవ అధ్యక్షుడు గోనే జగదీశ్వర్

**వరంగల్, అక్షిత బ్యూరో:** మన భాష సంస్కృతులను రక్షించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని హిందూ ధర్మ సమ్మేళన సమితి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గోనే జగదీశ్వర్ అన్నారు.

గురువారం కాశిబుగ్గ లోని స్టాండర్డ్ పబ్లిక్ స్కూల్ లో హిందూ ధర్మ సమ్మేళన సమితి ప్రధాన కార్యదర్శి మునుకుంట్ల విష్ణు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోనె జగదీశ్వర్ మాట్లాడుతూ సమాజంలో హిందువుల ప్రాధాన్యత తగ్గడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మన సంస్కృతి పండుగలు భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు.



అనంతరం అధ్యక్షుడు కాంచనపల్లి కృష్ణకర్ రాజు మాట్లాడుతూ అమెరికా ఇంగ్లాండ్ లాంటి దేశాలలో హిందూ ధర్మాన్ని పాటిస్తున్నారని, మన దేశంలో ఆదరణ తగ్గడం బాధాకరమన్నారు. హిందువులలో ఐక్యత సాధించేందుకు దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో హిందూ ధర్మ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అనంతరం సమితి గౌరవ సలహాదారుడు సముద్రాల పరమేశ్వర్ మాట్లాడుతూ నాడు మనదేశంలో రాజుల మధ్య ఐక్యత లేకపోవడం వల్ల విదేశీయులు మన దేశంపై దండయాత్రలు చేశారని అన్నారు. హైందవానికి ఆది అంతం ఉండదన్నారు. ఈనెల 18న సాయంత్రం కాశీబుగ్గలోని శ్రీ కాశీ విశ్వేశ్వర రంగనాథ స్వామి దేవాలయం వద్ద జరుగుతున్న హిందూ ధర్మ సమ్మేళనంలో కాశిబుగ్గ పరిసర ప్రాంత, వరంగల్ నగర ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో హిందూ ధర్మ సమ్మేళన సమితి ఉపాధ్యక్షులు రాంపెల్లి బాలరాజు, రడం వీరేష్ బాబు, పాషకంటి రమేష్, సభ్యులు మార్త సందీప్, మడిపల్లి నాగరాజు గౌడ్, గోగికార్ క్రాంతి, శ్రావణ్, కోటేశ్వర్, రోజా, ఆడెపు కవిత, సమ్మక్క, మమత, మాధవి, సృజన, పరమేశ్వరి, భాగ్యలక్ష్మి, సుకేషిని, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

శుక్రవారం 17, ఏప్రిల్ 2026

# మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల హర్షం

### మహిళా నాయకురాలు దోనేపూడి రమాదేవి..

**మియాపూర్, అక్షిత ప్రతినిధి:**



చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం మంచి పరిణామము అని మియాపూర్ డివిజన్ కి చెందిన ప్రసాద్స్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధురాలు దోనేపూడి రమాదేవి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తి లో సమాన హక్కులు కల్పించి, మహిళలు గౌరవంగా జీవించేలా చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు, అలాగే ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మహిళాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, మహాలక్ష్మి స్కీమ్,ఆరోగ్య లక్ష్మి స్కీమ్,ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్ షిప్, మహాలక్ష్మి ఫైనాన్సియల్ అసిస్టెన్స్, ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన,షీ టీమ్స్, బాలామృతం, మెటర్నిటీ బెనిఫిట్ స్కీమ్, చీఫ్ మినిస్టర్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్, ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్ సపోర్ట్ స్కీమ్, లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. అలాగే చట్ట సభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించడం వలన మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని దోనేపూడి రమాదేవి తెలిపారు. రాబోయే మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని ఆమె తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి భారత పార్లమెంట్ వరకు అన్ని పార్టీలలో అలాగే అన్ని రంగాలలో మహిళల ప్రతిభ మనం చూస్తున్నామని ఆమె అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు అన్ని పార్టీల మద్దతు తప్పక ఉంటుందని ఆమె అన్నారు. పహల్గామ్ తీవ్ర దాడులకు వ్యతిరేకంగా ఆపరేషన్ సింధూర్ లో ఇండియన్ ఆర్మీ కలనల్ సోఫియా ఖ్యురేషి, ఇండియన్ ఎయిర్ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ లాంటి మహిళా ఆఫీసర్స్ పోరాట పటిమ, ధైర్య సాహసాలు చూసేము. అవకాశం వస్తే మహిళలు కూడా బ్రహ్మాండంగా వారి వారి రంగాలలో రాణిస్తారు అని దోనేపూడి రమాదేవి తెలిపారు. దేశం లోని అన్ని రాజకీయ పార్టీలు మహిళా బిల్లుకి మద్దతు తెలపాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# హెల్మెట్ లేనిదే ప్రభుత్వ కార్యాలయాలకు నో ఎంట్రీ

### రోడ్డు భద్రతకు మందమర్రి పోలీసుల కీలక నిర్ణయం

### ప్రాణ భద్రత కోసం నో హెల్మెట్ నో ఎంట్రీ అమలు

### మందమర్రి సీఐ పర్స రమేష్

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** రహదారి భద్రతపై అవగాహన పెంచి రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మందమర్రి పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై






మందమర్రి పోలీస్ స్టేషన్, ఎంఆర్ఓ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం సహా ఇతర ప్రభుత్వ కార్యాలయాలు పెట్రోలు బంకుల్లో నో హెల్మెట్ నో ఎంట్రీ నిబంధనను కఠినంగా అమలు చేయనున్నట్లు సీఐ పర్స రమేష్ తెలిపారు.గురువారం మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలకు గాయాలు తగ్గి ప్రాణాలు కాపాడుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రావాలని, లేనిపక్షంలో లోపలికి అనుమతించబోమని స్పష్టం చేశారు.ప్రజలకు అవగాహన కల్పించే ముందు పోలీసు సిబ్బంది అందరూ విధిగా హెల్మెట్ ధరించి ఆదర్శంగా నిలవాలని ఆదేశించారు. సురక్షిత ప్రయాణం సుఖమయ జీవితం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించేలా చైతన్యపరచడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు. పోలీసులు హెల్మెట్లు ధరించి పట్టణంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ స్థానికులను ఆకర్షించింది.

# సిబ్బంది సంక్షేమమే లక్ష్యం

### నాగార్జునసాగర్‌లో టీజీఎస్పీఎఫ్ ఆర్థిక అవగాహన శిబిరం

**నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి:**

సేవలో నిబద్ధతతో పాటు వ్యక్తిగత జీవితంలో స్థిరత్వం కూడా సమానంగా ముఖ్యం అన్న దృక్పథంతో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం నాగార్జునసాగర్ యూనిట్ ముందడుగు వేసింది. సిబ్బంది సంక్షేమాన్ని కేంద్రబిందువుగా తీసుకుని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కొనసాగుతున్న 99 రోజుల కార్యాచరణలో ఆర్థిక అవగాహన శిబిరాన్ని గురువారం ఆదర్శవంతంగా నిర్వహించింది. టీజీఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ ఆదేశాలు, జోన్ డీఐజీ మార్గదర్శకత్వంలో జరిగిన ఈ కార్యక్రమం నాగార్జునసాగర్ టీజీ జెన్‌కో పవర్ హౌస్‌లో సజావుగా జరిగింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ టి. వెంకట గణేష్, ఫీల్డ్ ఆఫీసర్ జి. నాగమల్లేశం నిపుణులుగా పాల్గొని సిబ్బందికి సమగ్ర మార్గదర్శకత్వం అందించారు.ఎన్ఎస్ డ్యామ్, టీజీ జెన్‌కోకు చెందిన టీజీఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది కలిపి మొత్తం 45 మంది ఈ శిబిరంలో పాల్గొని పొదుపు సంస్కృతి, సరైన పెట్టుబడుల ఎంపిక, అప్పుల నిర్వహణ, భవిష్యత్ ఆర్థిక ప్రణాళిక వంటి కీలక అంశాలపై లోతైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా, సంపాదనకు సరైన దిశలో ప్రణాళిక ఉంటేనే ఆర్థిక భద్రత సాధ్యమవుతుందనే సందేశాన్ని స్పష్టంగా తెలియజేశారు.సిబ్బంది శ్రేయస్సే బలమైన వ్యవస్థకు పునాది అన్న నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించామని అధికారులు తెలిపారు.



ఈ తరహా శిబిరాలు సిబ్బందిలో ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా, వారి కుటుంబాల భవిష్యత్తుకు కూడా భరోసా కల్పిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ కమాండెంట్ డి. విజయ భాస్కర్ రావు సమర్థవంతంగా పర్యవేక్షించారు.

### దివ్యాంగుల సహకార సంస్థ వారి ఆధ్వర్యంలో

# ఉచిత మోటార్ సైకిళ్ల పంపిణీ

### షాద్ నగర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా కలెక్టర్ అందజేత

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సహకార సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత మోటార్ సైకిళ్లను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి.



ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, చించోడు సర్పంచ్ శ్రీనివాస్, చిలకమర్రి సర్పంచ్ రవీందర్ రెడ్డి, రాజు, హైదర్ గోరి తదితరులు పాల్గొనారు.

# దళితరత్న అవార్డు అందుకున్న జర్నలిస్ట్ ధనుష్

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** భారత రాజ్యాంగం నిర్మాణ కర్త, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని గురువారం హైదరాబాద్ లోని అంబేద్కర్ కళ భవనంలో బాబు జగ్జీవన్ రావ్, బిఆర్ అంబేద్కర్ ఉత్సవాల కమిటీ, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కో చైర్మన్ సుదర్శన్ బాబు, మాజీ






మంత్రి మొత్కుపల్లి నర్సింహులు, దళిత జర్నలిస్టుల పోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్, చేతుల దళిత రత్న అవార్డును అందుకోవడం జరిగింది. సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటు, దళిత జర్నలిస్టుల పోరంలో దళిత జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ముందుకు వెళ్తున్న సందర్భంగా వారి సేవలను గుర్తించి దళిత రత్న అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని ధనుష్ తెలిపారు. ఈ అవార్డు ద్వారా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ అవార్డుకు కృషి చేసిన తెలంగాణ ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి, ఉత్సవాల కమిటీ సభ్యులకు, దళిత జర్నలిస్టుల పోరం కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అంబులెన్స్‌లోనే సురక్షిత ప్రసవం

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ సిబ్బంది మరోసారి ప్రాణదాతలుగా నిలిచారు. బారేగూడ గ్రామానికి చెందిన సునార్కర్ అనుష (28)కు ప్రసవ వేదన రావడంతో 108 అంబులెన్స్‌లో కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో నొప్పులు తీవ్రతరమయ్యాయి. ఈఎంటి రమేష్ యాదవ్, పైలెట్ షేక్ ఖలీక్ సమయ స్ఫూర్తితో అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం నిర్వహించారు. అనంతరం తల్లీబిడ్డలను ఆసుపత్రికి తరలించగా ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. 108 సిబ్బంది సేవలను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

